
విజేత
Fresh Healthy Living
VIJETHA
CELEBRATING 25 YEARS OF VIJETHA
ONION RED
PER KG Vijetha Price ₹25
CABBAGE
PER KG Vijetha Price ₹28
TOMATO LOCAL
PER KG Vijetha Price ₹28
BENDI
PER KG Vijetha Price ₹36
POTATO
PER KG Vijetha Price ₹36
CAULIFLOWER
PER PC Vijetha Price ₹42
KHEERA
PER KG Vijetha Price ₹42
CARROT
PER KG Vijetha Price ₹45
KIRAN MELON
PER KG Vijetha Price ₹19
DRAGON FRUIT
PER PC Vijetha Price ₹49
MANGO BANGINAPALLY
PER KG Vijetha Price ₹89
KIWI FRUIT 3PC PACK
PER PACK Vijetha Price ₹99
POMEGRANATE
PER KG Vijetha Price ₹189
APPLE ROYAL GALA
PER KG Vijetha Price ₹259
VIJETHA WHOLE WHEAT ATTA 5KG
MRP ₹ 420 Vijetha Offer BUY 1 GET 1 FREE
ORIGINAL KIMIA DATES / ELEPHANT DATES KIMJO 400G BOX
MRP ₹ 310/320 Vijetha Offer BUY 1 GET 1 FREE
AASHIRVAAD ATTA 5KG
MRP ₹335 Vijetha Offer ₹20 OFF ON MRP
RAAGA SUNFLOWER OIL 1LTR POUCH
MRP ₹145 Vijetha Price ₹104 ONLY
BAMBINO SOAN PAPDI 200G
MRP ₹ 90 Vijetha Offer BUY 1 GET 2 FREE
SUNFEAST YIPPEE NOODLES MAGIC MASALA 420G
MRP ₹ 84 Vijetha Offer ₹16 OFF ON MRP
PARLE CANDY BIGGER MANGO BITE 214G
MRP ₹ 60 Vijetha Offer BUY 1 GET 1 FREE
MINUTE MAID / MAAZA MANGO DRINK 1.2 LTR
MRP ₹ 90/75 Vijetha Offer ₹10 OFF ON MRP
HERITAGE BUTTER MILK / MILK SHAKES / BADAM CHARGER 180ML TETRA
MRP ₹ 20/40 Vijetha Offer BUY 1 GET 1 FREE
BNATURAL JUICE 1LT (SELECTED RANGE)
MRP ₹ 140 Vijetha Offer BUY 1 GET 1 FREE
COCOJAL TENDER COCONUT WATER 200ML / BNATURAL SELECT TENDER COCONUT WATER 750ML PET
MRP ₹ 50/160 Vijetha Offer BUY 1 GET 1 FREE
DABUR REAL JUICE PINK GUAVA 1LT
MRP ₹ 140 Vijetha Offer BUY 1 GET 1 FREE
THUMS UP / SPRITE / COCA COLA PET 2.25 LTR
MRP ₹ 100 Vijetha Offer ₹10 OFF ON MRP
JERSEY FLAVOURED BADAM MILK 185ML PET BOTTLE
MRP ₹ 40 Vijetha Offer BUY 1 GET 1 FREE
TAJMAHAL TEA POWDER 500G / RED LABEL NATURAL TEA PWD 500G
MRP ₹ 470/335 Vijetha Offer ₹20 OFF ON MRP
BRU INSTANT COFFEE PWD 100G POUCH
MRP ₹ 250 Vijetha Offer ₹40 OFF ON MRP
BOOST REGUALR 750G POUCH
MRP ₹ 449 Vijetha Offer ₹80 OFF ON MRP
PARLE BISCUITS (CASHEW1KG MARIE 800G/DIGESTIVE 1KG)
MRP ₹ 175-270 Vijetha Offer BUY 1 GET 1 FREE
SUNFEAST DARK FANTASY (CHOCOLATE / VANILLA 100G / 300G & BOURBON 120G & CHOCO CHIPS 350G)
MRP ₹ 35-140 Vijetha Offer BUY 1 GET 1 FREE
SUNFEAST DARK FANTASY CHOCO FILLS 300G
MRP ₹ 170 Vijetha Price ₹99 ONLY
PARLE HIDE&SEEK ROLLS CHOCO 120G
MRP ₹ 75 Vijetha Price ₹29 ONLY
KWALITY WALLS TUB 700ML (SELECTED RANGE)
MRP ₹ 180-379 Vijetha Offer 20% OFF ON MRP
GARNIER SERUM MASK (SELECTED RANGE)
MRP ₹ 99 Vijetha Offer BUY 1 GET 1 FREE
PARACHUTE COCONUT OIL 600ML
MRP ₹ 253 Vijetha Offer ₹45 OFF ON MRP
SANTOOR SOAP 125G*4PC SET
MRP ₹ 199 Vijetha Offer ₹50 OFF ON MRP
CINTHOL SOAP LIME FRESH 150G*4PC SET
MRP ₹ 235 Vijetha Offer ₹36 OFF ON MRP
DABUR RED TOOTH PASTE 300G
MRP ₹ 200 Vijetha Offer ₹40 OFF ON MRP
SURF EXCEL MATIC LIQUID TOP LOAD 3.2LTR POUCH
MRP ₹ 685 Vijetha Offer ₹100 OFF ON MRP
FRUITS AND VEGETABLES OFFERS VALID ON 4th & 5th MAY 2024 ONLY.
SINCE 1999
In Customer Service
Vijetha Supermarkets Pvt. Ltd.
Hyderabad • Visakhapatnam • Guntur • Vijayawada • Kakinada • Rajamahendravaram • Tadepalligudem
Address: HO. 5-4/6, Balaji Towers, Chandanagar, Hyderabad - 500050
vijethasupermarkets VijethaSuperMarketsPvtLtd
*Note: All VISA Master Cards, sodexo Cards & Paytm Accepted
Customer Care: 040 - 2303 4165/4185 (10 AM - 5 PM) Email: customercare@vijetha.in
Scan to download app
*T&C Apply.

డీఆర్‌సీల్లో ఏర్పాట్లు ఎలా ఉన్నాయ్?

● పరిశీలించిన ఉన్నతాధికారులు ● భద్రతా చర్యలపై సూచనలు

హైదరాబాద్ సిటీ, మే 3 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ (డీఆర్‌సీ)లు, స్ట్రాంగ్‌రూంలను జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్, నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. అక్కడ కల్పించాల్సిన ఏర్పాట్లు, బందోబస్తు చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు సూచించారు. ఆల్ సైన్స్ హై స్కూల్, కేంద్రీయ విద్యాలయలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను పరిశీలించారు. అక్కడ హెల్ప్ డెస్క్ సిబ్బంది సేవలు, ఓటర్ లిస్టులో పేరు తనిఖీ ప్రక్రియను ప్రత్యక్షంగా చూశారు.

సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని డీఆర్‌సీలు

- మసాబ్‌ట్యాంక్‌లోని జేఎన్‌టీయూ ఫైనార్ట్స్ యూనివర్సిటీ (నాంపల్లి)
- దోమలగూడ ఏవీ కాలేజ్ (ముషీరాబాద్)
- రాజాబహదూర్ వెంకట్రామిరెడ్డి కాలేజ్ (అంబర్‌పేట)
- కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌కాలేజ్, ఓయూ (సనత్‌నగర్)
- డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్ (సికింద్రాబాద్)
- కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియం (ఖైరతాబాద్)
- కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియం (జూబ్లీహిల్స్)



డీఆర్‌సీ కేంద్రంలో జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్, సిటీ పోలీస్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్ పరిధిలో..

- అంబర్‌పేట మునిసిపల్ స్టేడియం (మలక్‌పేట)
- కోఠి ఉమెన్స్ కాలేజ్ (గోషామహల్)
- వనిత మహా విద్యాలయ (యాకుత్‌పురా)
- కమలా నెహ్రూ పాలిటెక్నిక్ కాలేజ్ (చార్మినార్)
- ఫతేమైదాన్ నిజాం కాలేజ్ లైబ్రరీ హాల్ (చాంద్రాయణగుట్ట)
- మాసబ్‌ట్యాంక్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ (కార్వాన్)
- బండ్లగూడలోని అరోరా లీగల్ సైన్స్ అకాడమీ (బహదూర్‌పురా)

కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక

- వెస్లీ కాలేజ్ థర్డ్ ఫ్లోర్ సికింద్రాబాద్ (కంటోన్మెంట్).

మల్కాజ్‌గిరి పార్లమెంట్...

- వెస్లీ కాలేజ్ ఫస్ట్ ఫ్లోర్ సికింద్రాబాద్ (కంటోన్మెంట్).

ఎన్నికల వ్యయాన్ని నిశితంగా పరిశీలించాలి

ఎన్నికలకు సంబంధించి ప్రతి విషయం, అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని నిశితంగా పరిశీలించాలని కేంద్ర ఎన్నికల పరిశీలకులు సెంథిల్‌కుమార్, అమిత్‌శుక్లా నోడల్ అధికారులకు సూచించారు. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో వ్యయ పరిశీలకుల కమిటీ, ఎంసీఎంసీ, ఎక్సైజ్, పోలీస్, ఐటీ, డీజీసీ, ఈఈఎం తదితర నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయా కమిటీలు నిర్వహిస్తున్న విధుల వివరాలు అడిగి తెల్సుకున్నారు. ఎన్నికల్లో నగదు, మద్యం ఇతర వస్తువుల పంపిణీ జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై దృష్టి సారించాలని పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులకు సూచించారు. రూ.10 లక్షల పైబడిన నగదు సీజ్‌కు సంబంధించి నిబంధనల మేరకు నడుచుకోవాలన్నారు. పోలింగ్‌కు రెండు, మూడు రోజుల ముందు ఓటర్లను ప్రలోభపర్చేందుకు నగదు, మద్యం పంపిణీ జరిగే అవకాశాలున్న దృష్ట్యా నిఘా ఉంచాలన్నారు.

దూసుకుపోతున్న మెట్రో

(5వ పేజీ తరువాయి)

ప్రారంభమవుతున్న రైళ్లు రాత్రి 11 గంటల వరకు నిర్విరామంగా నడుస్తూ అన్ని వర్గాల ప్రజలకు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి. ప్రతి 3 నుంచి 6 నిమిషాలకోసారి రైలు వస్తుండడంతో ప్రయాణికులు పెద్ద ఎత్తున వాటిని సద్వినియోగం చేసుకుంటున్నారు. కొవిడ్ కాలంలో ప్రయాణికుల సంఖ్య కొంతమేరకు తగ్గినా మళ్లీ పుంజుకుంది.

కారిడార్-1లోని ఎల్‌బీనగర్‌లో రోజుకు 40 నుంచి 50 వేల మంది, కారిడార్ 3లోని రాయదుర్గంలో 35 నుంచి 40 వేల మంది ప్రయాణిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. కారిడార్-2 జేబీఎస్-ఎంజీబీ ఎస్‌లో తక్కువ మొత్తంలో ఉంటున్నారని, ఈ మార్గంలో రోజులో గరిష్ఠంగా 25 వేలు దాటడంలేదని పేర్కొంటున్నారు. వచ్చే మూడేళ్లలో 80 కోట్ల మందికి చేరేందుకు ప్రయత్నిస్తామని అధికారులు చెబుతున్నారు.

మెట్రో రైళ్లలో ప్రయాణికులు

సంవత్సరం	సంఖ్య
2017	34.05 లక్షలు
2018	3.44 కోట్లు
2019	9.02 కోట్లు
2020	3.04 కోట్లు (కొవిడ్ కాలం)
2021	5.01 కోట్లు(కొవిడ్ కాలం)
2022	11.02 కోట్లు
2023	15.80 కోట్లు
2024	ఫిబ్రవరి 2 వరకు మొత్తం 50.00 కోట్లు
2024	ఫిబ్రవరి 3 నుంచి మే 2 వరకు 5.04 కోట్లు

18 నుంచి పనులు బంద్..!

● జీహెచ్‌ఎంసీకి కాంట్రాక్టర్ల అల్టిమేటం
● మాన్‌సూన్ పనులు చేయొద్దని నిర్ణయం
● రూ.1350 కోట్లు పెండింగ్
● చెల్లింపులో తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆరోపణ

హైదరాబాద్ సిటీ, మే 3 (ఆంధ్రజ్యోతి): పెండింగ్ బిల్లులపై కాంట్రాక్టర్లు జీహెచ్‌ఎంసీకి మరోసారి అల్టిమేటం జారీ చేశారు. ఈ నెల 18వ తేదీలోపు బకాయి బిల్లులన్నీ చెల్లించని పక్షంలో పనులు నిలిపివేయాలని నిర్ణయించారు. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ శుక్రవారం ప్రకటన విడుదల చేసింది. బల్దియా కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు. వర్షాకాలం పనులు ఎవరూ చేయవద్దని, బిడ్‌లూ దాఖలు చేయొద్దని సూచించారు. ఇందుకు కాంట్రాక్టర్లు అందరూ అంగీకరించారన్నారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని నెల క్రితం కమిషనర్‌కు లేఖ ఇచ్చామని, గత నెల 18వ తేదీ వరకు మీ చేతిలో ఉన్న అత్యవసర పనులు ఈ నెల 18వ తేదీ నాటికి పూర్తి చేయాలని అసోసియేషన్ కాంట్రాక్టర్లకు సూచించింది. తక్షణ మరమ్మతు బృందాలు (ఐఆర్‌టీ) పనులకు ఈ నెల 31వ తేదీ వరకు గడువు ఉందని, వచ్చే వర్షాకాలం పనులకు ఎవరూ బిడ్‌లు దాఖలు చేయవద్దని, బకాయి బిల్లుల కోసం పోరాడుతోన్న సంఘానికి సహకరించాలని కోరారు. ఈ నెల 18వ తేదీ నుంచి స్వచ్ఛందంగా కాంట్రాక్టర్లు పనులు నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు.

రూ.1350 కోట్లు పెండింగ్...

ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోన్న జీహెచ్‌ఎంసీ గత రెండు, మూడేళ్లుగా కాంట్రాక్టర్ల బిల్లులు పెండింగ్‌లో పెడుతోంది. రహదారుల నిర్మాణం, మరమ్మతు, నాలాల రిటైనింగ్ వాల్ నిర్మాణం, పూడికతీత తదితర పనులకు సంబంధించి దాదాపు రూ.1350 కోట్లు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని కాంట్రాక్టర్ల సంఘం ప్రతినిధులు తెలిపారు. వేతనాలు, అప్పులకు వాయిదాల చెల్లింపునకు ఇబ్బంది పడుతోన్న బల్దియా కాంట్రాక్టర్ల బకాయిలను దీర్ఘకాలంగా పెండింగ్‌లో పెట్టింది. ఆర్థిక సంవత్సరం ముగిసిన మార్చిలో, ఎర్లీ బర్డ్‌తో ఏప్రిల్‌లో సంస్థకు రూ.1000 కోట్లకు పైగా ఆదాయం వచ్చింది. అయినా బకాయిలు చెల్లించడం లేదని కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. గతేడాది మార్చి నుంచి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, చేసిన అప్పులకు అధిక వడ్డీలు చెల్లించలేక ఆర్థికంగా చితికిపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే పనులు నిలిపివేయాలనే నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.

కాసానిని అధిక మెజార్టీతో గెలిపించాలి

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

చందానగర్, మే 3 (ఆంధ్రజ్యోతి): చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కోరారు. చందానగర్ డివిజన్‌లోని రెడ్డికాలనీ, పద్మజనగర్, రాజేంద్రరెడ్డినగర్, సురక్షాఎన్‌క్లేవ్, శుభోదయకాలనీ, డిఫెన్స్‌కాలనీ, విద్యానగర్ కాలనీల్లో శుక్రవారం కార్పొరేటర్ మంజులారెడ్డి, నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలిసి బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరించి జ్ఞానేశ్వర్‌కు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జ్ఞానేశ్వర్ గెలిపే లక్ష్యంగా పనిచేస్తామని, కాసానిని అఖండ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇద్దామని గాంధీ అన్నారు.

● కాసాని జ్ఞానేశ్వర్ మద్దతుగా చందానగర్‌లో కార్పొరేటర్ మంజులారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భవాని వీకర్‌సెక్షన్స్, వేమన వీకర్‌సెక్షన్ కాలనీలో ఓటర్లను కలిసి జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని కోరారు.

● శాతవాహననగర్‌లో కార్పొరేటర్ ప్రచారం

హైదర్‌నగర్: హైదర్‌నగర్ డివిజన్ హెచ్ఎంటీ శాతవాహననగర్‌లో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా శుక్రవారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లకు బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరించి జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని కోరారు.

● నానక్‌రాంగూడలో..

రాయదుర్గం: గచ్చిబౌలి నానక్‌రాంగూడలో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమం అందించడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు జ్ఞానేశ్వర్ అని, బీఆర్ఎస్‌కు ఓట్లు వేసి ఆయనను గెలిపించాలని ఓటర్లకు సాయిబాబా విజ్ఞప్తి చేశారు.


చందానగర్ రెడ్డికాలనీలో ప్రచారంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ మంజులారెడ్డి

● మియాపూర్‌లో కార్పొరేటర్ విస్తృత ప్రచారం

మియాపూర్: మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎఫ్‌సీఐ కాలనీ, విడియో కాలనీ, టీఎన్‌నగర్, ఎంఎనగర్ కాలనీల్లో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ చేవెళ్లపార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి ఆయన ఓటర్లను ఆప్యాయంగా పలుకరిస్తు వారి సమస్యలు తెలుసుకుని బీఆర్ఎస్‌కు ఓట్లు వేసి జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


భవానీ వీకర్‌సెక్షన్ కాలనీలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ మంజులారెడ్డి


మియాపూర్‌లో జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న జీహెచ్ఎంసీ స్టాండింగ్‌కమిటీ మెంబర్, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మోదీని మళ్లీ ప్రధానమంత్రిని చేయాలి

రాజస్థాన్ మాజీ మంత్రి రాజేంద్రరాథోడ్

పేట్‌బషీరాబాద్, మే 3(ఆంధ్రజ్యోతి): నరేంద్రమోదీని మళ్లీ ప్రధానమంత్రిని చేసేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఆ పార్టీ ఎన్నికల పరిశీలకులు రాజస్థాన్ మాజీమంత్రి రాజేంద్రరాథోడ్ అన్నారు. శుక్రవారం కొంపల్లి పరిధిలోని ఎన్‌సీఎల్ కాలనీ జిల్లా నాయకులు శివాజీరాజ్ నివాసంలో రాజస్థాన్ మాజీమంత్రి దేవనారాయణ్‌తో కలిసి ఆయన సమావేశాన్ని నిర్వహించారు. బీజేపీ అభ్యర్థి ఈటలను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దివాకర్, కిసాన్ మోర్చా కమిటీ సభ్యులు డాక్టర్ చంద్రశేఖర్, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి సతీష్‌సాగర్, బీజేపీ నాయకులు రాజిరెడ్డి, రవి, సరితారావు, జగన్, శంకర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, సూర్యకళ, మాధురి పాల్గొన్నారు.

● మోదీని మూడోసారి ప్రధానిని చేయాలి

ఫతేనగర్: మోదీని మూడోసారి ప్రధానమంత్రిని చేయాలని, బీసీలకు మొట్టమొదటిగా చట్టబద్ధత కల్పించింది మోదీనేనని ఆ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి మాధవరం కాంతారావు తెలిపారు. బీజేపీ ఫతేనగర్ సీనియర్ నాయకుడు కంచి మహేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన బీజేపీ ఇంటింటా ప్రచార కార్యక్రమంలో పాల్గొని కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఆదివారం సాయంత్ర 5 గంటలకు పరేడ్‌గ్రౌండ్‌లో జరిగే అమిత్‌షా సభకు బీజేపీ శ్రేణులు పెద్దసంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

● దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

జవహర్‌నగర్: దేశాభివృద్ధి కోరుకునే వారందరూ బీజేపీకే ఓటు వేయాలని ఆ పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున అన్నారు. శుక్రవారం జవహర్‌నగర్‌లోనీ మార్వాడిలైన్‌లో మేడ్చల్ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి లిఖితయాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. జవహర్‌నగర్ బీజేపీ అధ్యక్షుడు కమల్, మాజీ అధ్యక్షుడు మహేందర్‌యాదవ్, లక్ష్మీరెడ్డి, రాజేశ్వరి, లత, యాదగిరి పాల్గొన్నారు.


జవహర్‌నగర్‌లోని మార్వాడిలైన్‌లో ప్రచారంలో ఈటల జమున తదితరులు

● బీజేపీని గెలిపించుకుంటాం

కుషాయిగూడ: ఈటల రాజేందర్‌కు మద్ధతుగా శుక్రవారం కాప్రా డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. గాంధీనగర్, శ్రీరామ్‌నగర్, బాలాజీఎన్‌క్లేవ్‌లో పాదయాత్ర చేస్తూ కమలం గుర్తుపై ఓటు వేసి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఏ.వినోద్‌కుమార్, నాగరాజ్ గుప్తా, ఎస్.రాజు, వి.మల్లేష్, అరుణజ్యోతి, పద్మలత, సుభాషిణి, సీహెచ్.కుమారి, వి.అశోక్, బి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

● హబ్సిగూడలో కార్పొరేటర్ ప్రచారం

రామంతాపూర్: ఈటల రాజేందర్‌కు మద్దతుగా హబ్సిగూడ డివిజన్ పరిధిలోని మహేశ్వరినగర్, గాంధీ గిరిజనబస్తీలో కార్పొరేటర్ చేతన హరీష్ పాదయాత్ర నిర్వహించారు. బీజేపీ హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు హరీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈటల రాజేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎల్లాచారి, గడ్డం సాయి, రాగి లతా వెంకట్‌రెడ్డి, రమేష్‌నాయక్, పట్టీయనాయక్ పాల్గొన్నారు.


ఫతేనగర్‌లో ప్రచారం చేస్తున్న కాంతారావు, మహేందర్


కాప్రాలో పాదయాత్ర చేస్తున్న భేతి సుభాష్‌రెడ్డి, బీజేపీ నేతలు

మల్కాజిగిరిలో లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


ఆంజనేయనగర్‌లోని పార్కులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, మే 3 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బాలాజీనగర్ డివిజన్ అంజనేయనగర్‌లోని పార్కులో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్‌తో మాట్లాడుతూ.. కూకట్‌పల్లి ప్రాంతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను చూసి ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బాబురావు, ప్రభాకర్‌గౌడ్, హరనాథ్, గోపాల్, మున్నా పాల్గొన్నారు.

● ప్రజలంతా సంతోషంగా ఉండాలి

కుత్బుల్లాపూర్: సిద్ధేశ్వర స్వామి వారి కృప వల్ల ప్రజలందరూ సంతోషంగా ఉండాలని బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి పద్మానగర్ ఫేజ్-2లోని గంగాలలితా కామేశ్వరి సమేత సిద్ధేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్‌తో కలిసి ఆయన శుక్రవారం పాల్గొన్నారు.

● ప్రత్యేక ప్రార్థనలు

షాపూర్‌నగర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్‌నగర్ మసీదులో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, రాగిడి లక్ష్మారెడ్డి శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, కుత్బుల్లాపూర్ యూత్ అధ్యక్షుడు దూదిమెట్ల సోమేష్‌యాదవ్, డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్ పాల్గొన్నారు.

● కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో శనివారం నిర్వహించనున్న కేటీఆర్ రోడ్డు షోను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు.

● సీఎంకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు

బాలానగర్: మల్కాజిగిరి ఎంపీగా ఉన్నప్పుడు ఒక్కసారి కూడా కూకట్‌పల్లి నియోజకవర్గంలో పర్యటించని ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డికి నియోజకవర్గ ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మండిపడ్డారు. రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రోడ్‌షోలో ఎమ్మెల్యే కృష్ణారావు, లక్ష్మారెడ్డి కుమార్తె మౌనికారెడ్డితో కలిసి పాల్గొన్నారు.

● రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఓల్డుబోయినపల్లి డివిజన్ పరిధి కోయబస్తీలో కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మయాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇంటింటికీ కాంగ్రెస్ ప్రచారం

రంజిత్‌రెడ్డి గెలుపు కోసం ప్రచారం


అల్మాస్‌గూడలో ప్రచారం నిర్వహిస్తున్న రాఘవేందర్‌రెడ్డి

చందానగర్, మే 3 (ఆంధ్రజ్యోతి): బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తోందని ఆ పార్టీ చందానగర్ డివిజన్ సీనియర్ నాయకుడు, కాపు సంఘం నాయకుడు మిరియాల రాఘవరావు, మాజీ కౌన్సిలర్ సునీతారెడ్డి, రఘుపతిరెడ్డి, ఉరిటి వెంకట్రావ్, లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం డివిజన్ పరిధిలోని వెంకటాద్రికాలనీ, చందానగర్‌లో ఇంటింటికీ ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తూ ఆయనను ఎంపీగా గెలిపించాలని పార్టీ నాయకులు కోరారు.

● కాంగ్రెస్‌లో చేరిక

హైదర్‌నగర్: ఆల్విన్‌కాలనీ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బత్తిన వెంకటేష్‌గౌడ్ తన అనుచరులతో కలిసి శుక్రవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి సోదరుడు నరేందర్‌రెడ్డి, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ సమక్షంలో వారు కాంగ్రెస్‌లో చేరారు. రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, అనిల్‌రెడ్డి, గిరిప్రసాద్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి, సయ్యద్, యాదగిరి పాల్గొన్నారు.


కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి తదితరులు

● రంజిత్‌రెడ్డిని గెలిపించాలి

సరూర్‌నగర్: మహేశ్వరం నియోజకవర్గం ఓటర్లు సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరిచి, ఎంపీ ఎన్నికల్లో గడ్డం రంజిత్‌రెడ్డికి గెలిపించాలని యూత్ కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి కోరారు. రంజిత్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ 26వ డివిజన్‌లో గల పలు కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వంద రోజుల్లోనే అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను చూసి కాంగ్రెస్‌కు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు.

● పార్లమెంట్ ఎన్నికలు ఫైనల్స్

రాజేంద్రనగర్: అసెంబ్లీ ఎన్నికలు సెమీ ఫైనల్స్ అయితే పార్లమెంటు ఎన్నికలు ఫైనల్స్ అని, సెమీ ఫైనల్స్‌లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని, ఫైనల్స్ అయిన పార్లమెంటు ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు గడగడపకూ వెళ్లి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆ పార్టీ చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం అత్తాపూర్ ఎస్ఎస్ఆర్ కన్వెన్షన్‌లో యువజన కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంటు ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ లో ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామన్నారు. యువజన కాంగ్రెస్ నాయకులు ప్రతీఓటరును కలిసి కాంగ్రెస్ ప్రభు త్వం చేస్తున్న ప్రజాసంక్షేమ కార్యక్రమాలను వివరించాలన్నారు.


అత్తాపూర్ సమావేశంలో గడ్డం రంజిత్‌రెడ్డి, మహ్మద్ ఫహీమ్ ఖురేషీ, శివసేనారెడ్డి, పారిజాత నర్సింహ్మరెడ్డి తదితరులు


చందానగర్‌లో ప్రచారం చేస్తున్న సీనియర్ నాయకులు

ఓపెన్ ప్లాట్ల విక్రయం పేరుతో

దంపతుల మోసం


అనురాధ గుప్తా, వెంకటప్రసాద్ గుప్తా

● నకిలీ పత్రాలతో ఓ మహిళ వద్ద రూ. 12.35 కోట్లు వసూలు

● నిందితుల అరెస్ట్

హైదరాబాద్ సిటీ, మే 3 (ఆంధ్రజ్యోతి): ఓపెన్ ప్లాట్ల విక్రయం పేరుతో మోసాలకు పాల్పడుతున్న దంపతులను సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. రాయదుర్గం మైహోం భూజలో నివసిస్తున్న కందుల వెంకటప్రసాద్ గుప్తా(40), అతడి భార్య అనురాధ గుప్తా(39) వీబీజే క్యాప్‌స్టోన్ బిల్డర్స్ సంస్థలో ఎండీ, డైరెక్టర్‌లు. వీబీజే కార్యాలయం బంజారాహిల్స్‌లో ఉండగా, కాప్రా విలేజ్‌లో లక్ష్మీనగర్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ వద్ద వీబీజే క్యాప్‌స్టోన్ బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో వెంచర్ ఏర్పాటు చేశారు. ఓపెన్ ప్లాట్లు విక్రయిస్తున్నామంటూ నకిలీ పత్రాలు చూపించి పలువురి వద్ద డబ్బులు వసూలు చేశారు. వీరిపై హైదరాబాద్ సీసీఎస్, సరూర్‌నగర్‌తోపాటు ఏపీలోని రాజమహేంద్రవరం పోలీస్‌స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయి. సైనిక్‌పురిలో నివసించే మోపిదేవి మహాలక్ష్మి నుంచి ఓపెన్ ప్లాట్ల విక్రయం పేరుతో పలు దఫాలుగా రూ.12.35 కోట్లు వసూలు చేశారు. రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పి, నకిలీ పత్రాలతో అగ్రిమెంట్లు చేశారు. డబ్బులు తీసుకుని రిజిస్ట్రేషన్ చేయడంలో జాప్యం చేస్తుండటంతో మోసపోయానని గ్రహించిన బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సీసీఎస్ పోలీసులు అనురాధ, వెంకటప్రసాద్‌లను అరెస్ట్ చేశారు. ఓపెన్ ప్లాట్ల విక్రయం పేరుతో వీరు మరో 15 మందిని మోసం చేశారని పోలీసులు గుర్తించారు. దంపతులిద్దరిపై పలు కేసులున్నట్లు తెలిపారు.

అవినీతి కేసులో అధికారికి ఏడాది జైలు

లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన అగ్రికల్చర్ శాఖ అసిస్టెంట్ ఆడిటర్‌కు ఏసీబీ కోర్టు ఏడాది జైలు శిక్షను విధించింది. న్యూ ఉస్మాన్‌గంజ్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో అసిస్టెంట్ ఆడిట్ అధికారిగా ఉన్న అబ్దుల్ నజీర్, పెన్షన్ బిల్లులు మంజూరు చేసేందుకు రూ. 10 వేలు లంచం డిమాండ్ చేశాడు. లంచం తీసుకుంటున్న నజీర్‌ను ఏసీబీ అధికారులు పట్టుకొని కేసు నమోదు చేశారు. కేసు విచారించిన స్పెషల్ ఏసీబీ కోర్టు న్యాయమూర్తి మహ్మద్ అఫ్రోజ్ అక్తర్ నిందితుడు అబ్దుల్ నజీర్‌కు ఏడాది జైలుశిక్ష, రూ. 10 వేల జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పును వెలువరించారు.

వ్యక్తిపై రాడ్డుతో దాడి.. చికిత్స పొందుతూ మృతి

రాయదుర్గం, మే 3(ఆంధ్రజ్యోతి): ఓ వ్యక్తిని ఇనుప రాడ్డుతో కొట్టి హత్య చేశాడు. ఈ సంఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అంజయ్యనగర్‌లో నివాసం ఉండే శ్రీనివాస్(54) తన కొడుకు కేశవ్‌వినయ్ కొండాపూర్‌లో హోటల్ నిర్వహిస్తున్నాడు. ఆ హోటల్ వెనుక ఓ గదిని అద్దెకు తీసుకుని స్టోర్‌రూంగా వాడుతున్నారు. కాగా సుమారు ఏడాది క్రితం శ్రీనివాస్ పక్కనే ఉండే మహేందర్‌కు దారి విషయంలో గొడవ జరిగింది. దీనిని పెద్దల సమక్షంలో పరిష్కరించుకున్నారు. ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్న మహేందర్ శ్రీనివాస్‌ను ఎలాగైన హతమార్చాలని నిర్ణయించుకున్నాడు. పథకం ప్రకారం ఈనెల2వ తేదీన హోటల్‌కు వచ్చిన మహేందర్ శ్రీనివాస్‌పై అకస్మాత్తుగా ఇనుపరాడ్డుతో దాడి చేశాడు. ఈ దాడిలో శ్రీనివాస్ తలపై తీవ్ర గాయపడి స్పృహ తప్పి పడిపోయాడు. వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించాడు. పరిస్థితి విషమించడంతో శ్రీనివాస్ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

టెన్త్‌లో 'న్యూ ఎరా' విద్యార్థుల హవా

వివేకానందనగర్‌కాలనీ, మే 3 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి వివేకానందనగర్ కాలనీలోని న్యూ ఎరా విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో సత్తా చాటారు. ఇటీవల విడుదలై ఫలితాల్లో స్కూల్‌కు చెందిన 23 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించారు. అదేవిధంగా 13 మంది విద్యార్థులు 9.8 గ్రేడ్ సాధించారని కరస్పాండెంట్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. 260 మంది విద్యార్థులు పరీక్ష రాయగా.. 130 మంది 9.0 గ్రేడ్ సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను స్కూల్ నిర్వాహకులు అభినందించారు. ఇంతటి విజయం సాధించడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఎంతో కీలక పాత్ర పోషించారని స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అపర్ణ, అకడమిక్ డైరెక్టర్ వంశీ తెలిపారు.


టెన్త్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో స్కూల్ నిర్వాహకులు, ఉపాధ్యాయులు

భారత్‌ను ప్రపంచంలో

అగ్రభాగాన నిలపడమే ప్రధాని లక్ష్యం

బీజేపీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి


అత్తాపూర్ లక్ష్మీనగర్ పార్కులో వాకర్స్‌తో మాట్లాడుతున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

రాజేంద్రనగర్, మే3(ఆంధ్రజ్యోతి): భారత్‌ను 2047 నాటికి ప్రపంచంలో అగ్రభాగాన నిలపడమే ప్రధాని మోదీ లక్ష్యమని బీజేపీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం, అత్తాపూర్ డివిజన్‌లోని లక్ష్మీనగర్ పార్కులో శుక్రవారం ఉదయం విశ్వేశ్వర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. వాకర్స్‌తో మాట్లాడి బీజేపీకి ఓటేసి తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి కుట్ర చేసి చేవెళ్లలో తన పేరు ఉన్న నలుగురు అభ్యర్థులను పోటీలో నిలబెట్టి ప్రజలను అయోమయానికి గురిచేసి గెలవడానికి యత్నిస్తున్నారని విమర్శించారు. ఆయన ఎన్ని కుట్రలు చేసి నా తన విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని విశ్వేశ్వర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మార్నింగ్ వాక్‌లో ఆయనతో పాటు బీజేపీ నాయకులు పి.మల్లేశ్ యాదవ్, ఎం.కొమురయ్య, సుధాకర్ ఉన్నారు.

ముస్లింల అభివృద్ధికి బీజేపీ కృషి

పహాడీ షరీఫ్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తున్నదని చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి సంగీతారెడ్డి అన్నారు. విశ్వేశ్వర్‌రెడ్డి గెలవగానే చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని ముస్లింల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు. శుక్రవారం ఆమె జల్‌పల్లి మున్సిపాలిటీ, షాహీన్‌నగర్ ఉస్మానియా హోటల్ నుంచి వీబీపీ స్కూల్, వెంకటపూర్ చౌరస్తా వరకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

శిక్షణలో నేర్చుకున్న విషయాలను

క్షేత్ర స్థాయిలో అమలు పరచాలి


శిక్షణ తీసుకున్న అటవీ అధికారులతో గుజరాత్ రాష్ట్ర అటవీ దళాల అధిపతి యూడీసింగ్

● గుజరాత్ రాష్ట్ర అధికారి యూడీ సింగ్

పేట్‌బషీరాబాద్, మే 3 (ఆంధ్రజ్యోతి): శిక్షణలో నేర్చుకున్న విషయాలను క్షేత్ర స్థాయిలో అమలుచేయాలని, నైపుణ్యాలను పెంపొందించుకుంటూ, నేర్చుకున్న వృత్తిని సమర్థవంతంగా నిర్వహించి అడవులను కాపాడాలని గుజరాత్ రాష్ట్ర అటవీ దళాల అధిపతి యూడీ సింగ్ అన్నారు. దూలపల్లిలో రాష్ట్ర అటవీ అకాడమీలో తొమ్మిదవ బ్యాచ్ అటవీ క్షేత్ర అధికారులు ప్రవేశ శిక్షణ కార్యక్రమ స్నాతకోత్సవం శుక్రవారం జరిగింది. యూడీ సింగ్, రాష్ట్ర అటవీ దళాల అధిపతి ఆర్ఎం డోబ్రియల్, అటవీ ప్రధాన సంరక్షణ అధికారి ఎల్యూసింగ్ మేరు, అటవీ అకాడమీ సంచాలకులు ఎస్‌జే ఆశా ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. అడవులు జీవానికి ఆలంబనమని, జీవవైవిధ్య నష్టాన్ని, శీతోష్ణస్థితి మార్పు సమస్యలను ఎదుర్కొనడానికి అడవులు కీలకం అన్నారు. 2022 నవంబర్ నుంచి 18 నెలల పాటు దూలపల్లిలో వివిధ రాష్ట్రాలకు చెందిన 47 మంది అటవీ అధికారుల శిక్షణ ముగిసింది. కార్యక్రమంలో విశ్రాంతి అటవీ అధికారులు ప్రదీప్, కిషన్, అటవీ అకాడమీ అదనపు సంచాలకులు ఎస్. రమేష్, అధికారులు ప్రవీణ, గంగారెడ్డి, బి. రామ్మోహన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాంగ్‌రూట్ డ్రైవింగ్‌పై

సైబరాబాద్ పోలీసుల నజర్

హైదరాబాద్‌సిటీ: రాంగ్‌రూట్ డ్రైవింగ్ ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, అయా ప్రాంతాల్లో సిబ్బందిని నియమించి నిరోధించాలని సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డి.జోయల్ డేవిస్ అధికారులకు సూచించారు. గచ్చిబౌలి కమిషనరేట్‌లో ట్రాఫిక్ అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంగ్‌సైడ్ డ్రైవింగ్ చేస్తున్న వారిని గుర్తించేలా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కమిషనరేట్ పరిధిలో ఏప్రిల్‌లో 239 వాహనదారులపై రాంగ్‌సైడ్ డ్రైవింగ్ కేసులు నమోదు చేశామని చెప్పారు.

జేఎన్‌టీయూకు 6 నుంచి వేసవి సెలవులు

● రివైజ్డ్ అకాడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేసిన వైస్ ప్రిన్సిపాల్

● ప్రైవేటు కాలేజీలకు సెలవులు ప్రకటించాలని రిజిస్ట్రార్‌కు విద్యార్థి సంఘాల వినతి



హైదరాబాద్ సిటీ, మార్చి 11(ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు సోమవారం నుంచి వేసవి సెలవులు ఇస్తున్నట్లు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.పద్మావతి తెలిపారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున సెలవులు ఇవ్వాలని గురువారం ఇంజనీరింగ్ విద్యార్థులు ఆందోళన చేసిన నేపథ్యంలో అకడమిక్ క్యాలెండర్‌ను సవరిస్తూ వైస్ ప్రిన్సిపాల్ ఈ నిర్ణయం తీసుకున్నారు. రివైజ్డ్ క్యాలెండర్ ప్రకారం ఈ నెల 6వ తేదీనుంచి జూన్1వ తేదీ వరకు నాలుగువారాల పాటు సమ్మర్ వెకేషన్ కేటాయించారు. అయితే, మే నెలలో జరగాల్సిన పరీక్షలను జూన్ నెలలో నిర్వహిస్తామని ఆమె పేర్కొన్నారు. తమ విజ్ఞాపనకు స్పందించి వేసవి సెలవులు ప్రకటించడంపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అఫిలియేటెడ్ కాలేజీలకు ఆదేశాలివ్వండి..!

జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌కు ఇచ్చిన మాదిరిగానే వర్సిటీ గుర్తింపు పొందిన ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు కూడా సెలవులు ప్రకటించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ విద్యార్థి సంఘాల నేతలు రిజిస్ట్రార్‌ను కలిసి విన్నవించారు. తీవ్రమైన ఉక్కపోత, వడగాలులతో కాలేజీలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. విద్యార్థి సంఘాల వినతిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు హామీ ఇచ్చారు.